క్లుప్తంగా

సెలవుదినాల్లో పాఠశాలల నిర్వహణ

ఖమ్మం సహకారనగర్: నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సెలవుదినాల్లో పాఠశాలలు నిర్వహిస్తున్నారని, అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేటు టీచర్స్ ఫోరం(టీపీటీఎఫ్) అధ్యక్షుడు కొరకొప్పు రామారావు డిమాండ్ చేశారు. రెండో శనివారం కూడా పాఠశాలలు తెరిచారని, వాటిపై చర్యలు తీసుకోవాలని శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చౌహాన్, ఏసుబాబు, రాంబాబు, సరళ, ఫకృద్దీన్, మేనక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కోసం 14న రిలే నిరాహారదీక్ష

ఖమ్మం మామిళ్లగూడెం: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో ఈనెల 14న ఖమ్మం ధర్నాచౌక్‌లో నిర్వహించే రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గోళ్ల రాధాకృష్ణమూర్తి కోరారు. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెళ్లచెర్వు వెంకటేశ్వరావు, వేణుగోపాల్, శ్రీనివాస్, వరప్రసాద్, సుబ్బారావు, మృత్యుంజయరావు పాల్గొన్నారు.

మోటమర్రి ఇందిర మృతిపై సంతాపం

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మం గాంధీచౌక్: పార్టీకి అన్ని వేళలా అండదండగా ఉన్న మోటమర్రి ఇందిర మృతి తీరని లోటని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సీపీఎం నాయకుడు, అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు మోటమర్రి జగన్మోహన్‌రావు సతీమణి ఇందిర(62) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ముస్తఫానగర్‌లోని స్వగృహంలో మృతి చెందారు. ఈమేరకు ఆమె మృతదేహంపై వీరభద్రం, నాయకులు పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. నాయకులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, బండి రమేష్, బొగ్గవీటి సరళ, కోటేశ్వరరావు, వై.విక్రమ్‌తో పాటు వివిధ సంస్థలు, సంఘాల ప్రతినిధులు ఏఎస్.కుమార్, డాక్టర్ నాగబత్తిని రవి, వేల్పుల విజేత, నామా లక్ష్మీనారాయణ, వేముల సదానందం, రవీందర్, నందిగామ కృష్ణ, కొండల్‌రావు, విఠల్‌రావు, ఇమాం తదితరులు పాల్గొన్నారు.

హామీలతో కాలం వెళ్లదీస్తున్న బీఆర్‌ఎస్

నేలకొండపల్లి: అవినీతి పాలనను అంతమొందించేందుకు సమయం ఆసన్నమైందని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని శంకరగిరితండాలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ నెరవేర్చని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. అవినీతి బీఆర్‌ఎస్ పాలనను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు గిట్టుబాటు ధర, ఏకకాలంలో రూ.2 లక్షల రుణాలను మాఫీ చేయనున్నట్లు తెలిపారు. బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, యాతాకుల శ్రీనాథ్, వీరబాబు, సైదారెడ్డి, జంగం లక్ష్మీనారాయణ, ముత్తయ్య, నరేష్ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సార్
వినోద	బలగం
సాయిరాం	తు జూతి మెయిన్ మక్కర్
ఆదిత్య	ఆర్‌ఆర్‌ఆర్
శ్రీనివాస	65
సుందర్	సింహా

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	2
వంకాయ	20		10
బెండకాయ	66	పాలకూర	3
పచ్చిమిర్చి	50		20
కాకర	42	చుక్కకూర	2
బీర	46		10
దొండ	48	తోటకూర	2
పొట్లకాయ	36		10
చిక్కుడు	66	గోంగూర	2
గోరుచిక్కుడు	46		10
క్యాబేజీ	15	మెంతికూర	5
క్యాలీఫ్లవర్	25		20
ఆలుగడ్డ	18	కొత్తిమీర	1
చామగడ్డ	70		15
క్యారెట్	28	పుదీన	1
క్యాప్సికం	60		15

-ఖమ్మం వ్యవసాయం

వెండితెరపై మనోళ్లు!

టీవీ సీరియళ్లు, సినిమాల్లో నటులుగా రాణిస్తున్న పలువురు

- షార్ట్‌ఫిల్మ్స్, సీరియళ్లకు డైరెక్టర్లుగా కూడా అవకాశం
- నటనా రంగంలో దూసుకెళ్తున్న యువత

సండే స్పెషల్

నేలకొండపల్లి/కూసుమంచి: ఒకప్పుడు సినీ పరిశ్రమ లేదంటే టీవీల్లో కనిపించాలంటే అదో బ్రహ్మపదార్థంలా భావించేవారు. హైదరాబాద్‌లో ఉండే వారు కానీ సినీ ప్రముఖులతో పరిచయాలు ఉన్న వారికే అవకాశాలు దక్కేవని అనుకునే వారు. కానీ ఇప్పుడు ప్రతిభ ఉంటే చాలు కాస్త ప్రయత్నిస్తే అవకాశాలు దక్కుతున్నాయని చెబుతున్నారు. దీంతో సినీ రంగంలో సత్తా చాటడమే లక్ష్యంగా పలువురు యువత ప్రయత్నిస్తూ విజయం సాధిస్తున్నారు. ఈమేరకు వెండితెరపై రాణిస్తున్న నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లోని వివిధ గ్రామాల యువతపై ప్రత్యేక కథనం.

• నటుడే కాదు.. డైరెక్టర్, రచయిత

నేలకొండపల్లి మండలం కోరట్లగూడెంకు చెందిన మంకెనపల్లి అజయ్ నటుడిగానే కాదు డైరెక్టర్‌గా, రచయితగా గుర్తింపు పొందారు. ఖమ్మంలో ఎంబీఏ పూర్తి చేసి 2012 లో ఉద్యోగం కోసం హైదరాబాద్ చేరుకున్నారు. అనుకోకుండా సినీరంగంలో ప్రవేశించిన ఆయన భీమ్లానాయక్, పుష్ప, సైరాల్లో పాత్రలో పోషించాడు. అలాగే, సినిమాలు, షార్ట్ ఫిలిమ్స్ ఉసాద్, ఆకాశవాణి, అర్ధ శతాబ్దం, మధ, ఘోడా, ది లాస్ట్ చాప్టర్, ఇలా జరిగితే, అ ఆ ల్లోనూ పాత్రలు దక్కించుకున్న అజయ్ అనేక నాటకాలకు దర్శకత్వం వహించడం విశేషం.



పుష్ప సినిమాలోని పాత్రలో అజయ్

• కార్యక్రమాల్లో అన్నీతానై..



'బొమ్మా బొరుసు'షో ప్రోగ్రామర్‌గా వ్యవహరిస్తున్న ధీరజ్‌నాయుడు

నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరుకు చెందిన చిన్నంశెట్టి ధీరజ్‌నాయుడు బుల్లి తెరపై రాణిస్తున్నారు. స్నేహితులు సూచనల మేరకు బుల్లితెర(టీవీ షో)లపై ఆయన దృష్టి సారించారు. బొమ్మా బొరుసు, జెమిని మేళా, హ్యాపీడేస్ తదితర టీవీ షోలు, ఈవెంట్లకు ప్రోగ్రామర్‌గా రాణిస్తున్నారు. ఇటీవల ప్రముఖ హీరో చిరంజీవి పాల్గొన్న టీవీ షోకు ప్రోగ్రామర్‌గా వ్యవహరించడం సంతృప్తి ఇచ్చిందని చెబుతున్న ఆయన... ఎనిమిదేళ్ల నుంచి అనేక టీవీ షోల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు.

• వెనక్కి తగ్గినా అదే లక్ష్యం..



'లాఠీ' మూవీలో ఓ సన్నివేశంలో గఫార్

నేలకొండపల్లికి చెందిన షేక్ గఫార్ తొలుత వివిధ సీరియళ్లలో పలు పాత్రలు పోషించాడు. ఆతర్వాత హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లో ఉంటే సినిమాల్లో అవకాశాల కోసం యత్నించగా ఫలితం లేక ఇంటికి వచ్చేశాడు. అయినా ఆశ చావక మూడేళ్ల క్రితం లాక్‌డౌన్ సమయంలో బుల్లి తెరపై ప్రసారమయ్యే సంకల్పం, సీతా సమేత రామా తదితర సీరియల్స్‌లో విలన్ ప్రాతలు దక్కించుకున్నాడు. అనంతరం సినిమా కోఆర్డినేటర్లు బండారు గణేష్, వినోద్ ద్వారా అవకాశం రాగా.. మహేష్‌బాబు హీరోగా నటించిన సర్కార్ వారి పాట, విశాల్ నటించిన లాఠీ, ప్రభాస్ హీరోగా వస్తున్న సలార్ చిత్రంలో పాత్రలు వచ్చాయి.

• ఏమై పోయావేతో దర్శకత్వం..

కూసుమంచికి చెందిన బానోత్ చంద్రునాయక్, వినోద కుమారుడు రాజీవ్ సిద్ధార్థ త్వరలో విడుదల కానున్న 'ఏమై పోయావే'సినిమా ద్వారా కథానాయకుడిగా, దర్శకుడిగా పరిచయమవుతున్నారు. బీటెక్ చదివిన ఆయన సినిమాల్లో రాణించాలనే పట్టుదలతో హైదరాబాద్‌లో ఉంటూ ఎడిటింగ్, డబ్బింగ్ విభాగాల్లో పట్టు సాధించాక దర్శకుడిగా అవకాశం దక్కించుకున్నాడు. అంతకు ముందు ఎక్స్‌ప్రెస్ రాజా, పంతం, దేవదాస్ తదితర సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించాడు.



రాజీవ్ సిద్ధార్థ

• కెమెరామెన్‌గా సత్తా..

కూసుమంచి మండలం చౌటపల్లి శివారు బోటిమీది తండాకు చెందిన భూక్యా శివరాథోడ్ కెమెరామెన్‌గా సినీ, టీవీ రంగాల్లో రాణిస్తున్నాడు. డిగ్రీ చదివిన ఆయన ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తూ నే కెమెరామెన్ స్థాయికి ఎదిగాడు. ఎందరో మహానుభావులు, బ్లాక్‌బోర్డు, దక్ష, ఏమై పోయావే, నరుడి బతుకు నటన తదితర సినిమాలకు కెమెరామెన్‌గా పనిచేసిన ఆయన 50కు పైగా లఘు చిత్రాలకు సహకరం అందించాడు. సినీ రంగంలో మంచి స్థాయికి ఎదగాలనేది తన లక్ష్యమన్నాడు.



షూటింగ్‌లో కెమెరామెన్‌గా శివ



షూటింగ్‌లో సీన్ వివరిస్తున్న వర్మనాయక్

దర్శకుడిగా సత్తా..

నేలకొండపల్లి మండలం మంగాపురం తండాకు చెందిన గుగులోత్ వర్మనాయక్ సినిమా రంగంపై మక్కువ, తల్లిదండ్రులు ప్రోత్సాహంతో ఏడేళ్ల క్రితం హైదరాబాద్ వెళ్లారు.తొలుత షార్ట్ ఫిల్మ్‌లకు దర్శకత్వం వహించిన ఆయన ప్రస్తుతం హతేమ హత్ దల్లేమ దల్ సినిమా దర్శకత్వం అవకాశాన్ని దక్కించుకున్నాడు. ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉండగా.. ప్రముఖ హీరోలతో సినిమాలు తీయాలనే లక్ష్యంతో కథలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వ్యాక్సినేషన్ సక్రమంగా కొనసాగాలి



వ్యాక్సిన్లను పరిశీలిస్తున్న జిల్లా మేనేజర్ రమణ

ఖమ్మంఅర్బన్: గర్భిణులు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలను క్రమం తప్పకుండా వేయించేలా సిబ్బంది అవగాహన కల్పించాలని జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సీహెచ్‌వీ.రమణ సూచించారు. మంచుకొండ పీహెచ్‌సీ పరిధిలోని కొత్తగూడెం, టేకులపల్లి, బాలపేట, పాండురంగాపురంల్లో వ్యాక్సినేషన్‌ను పరిశీలించిన ఆయన గర్భిణులు, బాలింతలకు టీకాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే, కుటుంబ నియంత్రణ పద్ధతులు ఓరల్‌పిల్స్, కాపర్ టీ, అంతరాపై అవగాహన కల్పించారు. కాగా, ఇన్‌ఫ్లూయెంజా వైరస్ వ్యాప్తి నేపథ్యాన ప్రజలు పరిశుభ్రత పాటిస్తూ, విధిగా మాస్క్ ధరించాలని సూచించారు. హెచ్‌వీ రజని, ఏఎన్‌ఎంలు లక్ష్మి, సావిత్రి, రాధ, సత్యవాణితో పాటు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం ఏర్పాటు అభినందనీయం



మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత

ఖమ్మంమయూరిసెంటర్: డాక్టర్ వైఆర్‌కే వైద్య శిబిరం సేవలు అభినందనీయమని, ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోవాలని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత అన్నారు. శనివారం స్థానిక గుమస్తాల సంఘం భవనంలో నిర్వహించిన వైద్యశిబిరానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. రిటైర్డ్ ఆర్‌జేడీ యాదాల చార్లెస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడారు. అనంతరం 300 మందికిపైగా ప్రజలకు వైద్యుల బృందం వైద్యసేవలను అందించింది. శరత్ మ్యాక్స్ విజన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. గుండె సంబంధిత వ్యాధులపైన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పొన్నం సుబ్బారావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల బృందం యలమంచిలి రవీంద్రనాథ్, కొల్లి అనుదీప్, నాగేశ్వరరావు, పి.సుబ్బారావు, భాస్కర్, వెంకటేశ్వర్లు, నిర్వాహకులు యర్రా శ్రీకాంత్, బండారు రమేష్, యర్రా శ్రీనివాసరావు, పత్తిపాక నాగసులోచన, శీలం వీరబాబు, హిమామ్, సారంగి పాపారావు, మరిశెట్టి రామారావు, హుసేనయ్య, ఇంటరూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడికి గురికావొద్దు



ప్రశ్నాపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ధైర్యంతో చదువులో రాణించాలని ప్రముఖ వైద్యులు యార్లగడ్డ రంజిత్ పిలుపునిచ్చారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో స్థానిక మంచికంటి భవన్‌లో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించిన వైద్యులు రంజిత్ మాట్లాడారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఐ మాజీ నాయకులు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలలో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు తుడుం ప్రవీణ్, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్, నాయకులు సందీప్, శ్రావ్య, షరీఫా, ప్రవళిక, స్నేహ, వీరేందర్, ఉపేందర్, కావ్య, నవ్య తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

తిరుమలాయపాలెం: మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ జయరాం అన్నారు. శనివారం తిరుమలాయపాలెం రైతువేదికలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ న్యాయవాదులు సైదేశ్వరరావు, శ్రీనివాసరావు బాల్య వివాహాలు, అక్రమ రవాణా, అక్రమ దత్తత, లింగ వివక్ష, పనిలో సమాన వేతనాలు, అవకాశాలు, విడాకులు, ఆస్తిలో సమానత్వం, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ బాలత్రిపుర సుందరి, ఏసీడీపీఓ ఉదయశ్రీ సూపర్‌వైజర్లు బక్కమ్మ, ప్రసూన, పర్విన్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

బీసీలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి



కృష్ణయ్యకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఎంబీసీ రాష్ట్ర కో కన్వీనర్, దూదేకుల సంఘం జాతీయ ఇన్‌చార్జ్ షేక్ షకీనా కోరారు. ఈ మేరకు రాజ్యసభసభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలని, రూ.2లక్షల కోట్లు బడ్జెట్ ఏర్పాటు చేయాలని, చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్దా సాహెబ్, నాయకులు సత్యనారాయణ, నాగమణి, శ్రీనివాస్, రమణ, రామ్మూర్తి, రంజాన్, చారి, సుశీల పాల్గొన్నారు.

పీవైఎల్ జిల్లా కార్యదర్శిగా రమేష్



తిరుమలాయపాలెం: ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా కార్యదర్శిగా మండలంలోని బచ్చోడు గ్రామానికి చెందిన గొర్రెపాటి రమేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏన్కూరులో జరిగిన జిల్లా మహాసభలలో ప్రతినిధులు రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రమేష్ విద్యార్థి ఉద్యమం నుంచి యువజన ఉద్యమాల వరకు అనేక పోరాటాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి, ఉద్యోగాల కోసం భవిష్యత్‌లో పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

'క్రియేటివ్'లో ఇన్‌జెన్యూటీ ఫేర్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని క్రియేటివ్ పాఠశాలలో ఇన్‌జెన్యూటీ ఫేర్ కార్యక్రమాన్ని శనివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ కమలాకర్ బిజ్జాల తెలిపారు. ఈ మేరకు కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇన్‌జెన్యూటీ ఫేర్ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈ.డాక్ పబ్లికేషన్ వైస్ ప్రెసిడెంట్ గౌసుల్లా మిర్జా, ఖమ్మం అర్బన్ ఎంఈఓ శ్రీనివాస్, డైరెక్టర్ కౌశిక్ బిజ్జాల, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'బొమ్మ'లో అవగాహన

ఖమ్మంఅర్బన్: నగరంలోని బొమ్మ ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ సంస్థ రీజనల్ కో ఆర్డినేటర్ లోట్‌పాల్లా పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్కిల్స్, కోడింగ్ విధానం తదితర వాటిపై సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.మురళీకృష్ణ, వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్ ఉన్నారు



సదస్సులో మాట్లాడుతున్న లోట్‌పాల్లా

ముగిసిన అంకమ్మ జాతర



పూజలు చేస్తున్న భక్తులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ కైకొండాయిగూడెం క్రాస్‌రోడ్డులోని శ్రీ అంకమ్మ, శ్రీమద్దిరావమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవార్ల దేవాలయంలో జాతర ఉత్సవాలు శనివారం చివరి రోజు ముగింపు పూజల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చివరి రోజు అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. అమ్మవార్లకు బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కొమ్ము భాస్కర్‌రావు, కార్యదర్శి సూరంశెట్టి నర్సింహారావు, కోశాధికారి గుండోజు రామాచారి, సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ

నేలకొండపల్లి: మండలంలోని మోటాపురంలో నూతనంగా నిర్మించిన షిర్డీ సాయిబాబా మందిరంలో బాబా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. మందిరంలో హోమ పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మందిరంలో ప్రత్యేక భజన కార్యక్రమం, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు హరీష్ ఉమా దంపతులు, కమిటీ ప్రతినిధులు రావెళ్ల కృష్ణారావు, నున్నా నవీన్, దివ్య, భాగం హేమంతరావు, శంకర్‌రావు, చావా కోటయ్య, నున్నా రవికుమార్, బాగం కిషన్‌రావు, హనుమంతరావు, చావా కిరణ్‌కుమార్, మోహన్, గుడిమళ్ల మధు, జగన్, రామారావు, శేఖర్, చావా ప్రవీణ్, రాజేష్, రాధాకృష్ణ, వరుణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న కమిటీ ప్రతినిధులు

చేయూత



ఎఫ్‌డీ అందజేస్తున్న ప్రతినిధులు

ఖమ్మంవ్యవసాయం: ఫర్టిలైజర్ కంపెనీలో పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బానోత్ నరేష్ కుటుంబానికి ఆయన సహచరులు ఆర్థిక సాయం అందజేశారు. కామేపల్లికి చెందిన నరేష్ నెల క్రితం మృతి చెందగా, వివిధ ఫర్టిలైజర్స్ కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు రూ.3.50లక్షలు సేకరించి ఎఫ్‌డీ చేశారు. ఈ మేరకు బాండ్‌ను జిల్లా అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యాన శనివారం నరేష్ తల్లిదండ్రులకు అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు గుజ్జు అనిల్, మిరియాల సంపత్, పోటు శ్రీధర్, అక్కినేని హరికృష్ణ, రాజశేఖర్, సుధాకర్, బోడేపూడి నవీన్‌కుమార్, సురేష్ కుమార్, నిర్మల, ఉపేందర్, ఖమ్మం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్ర, మనోహర్ పాల్గొన్నారు.

మెకానిక్‌కు..

ఖమ్మంఅర్బన్: నగరానికి చెందిన టూ వీలర్ మెకానిక్ నోమి శేఖర్‌కు ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యాన ఆర్థిక సాయం అందించారు. గత నెలలో జరిగిన ప్రమాదంలో గాయపడిన శేఖర్ ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటుండడంతో యూనియన్ బాధ్యులు రూ.10 వేలు సేకరించారు. ఈ నగదును యూనియన్ అధ్యక్షుడు వంగాల కొండలరావు అందజేయగా, జెల్లి హరీష్, అప్పారావు, శ్రీను, మురళి, రమేష్, రవి, హరి, వెంకట్, శేషు, అనిల్, వీరబాబు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

13న జిల్లా కౌన్సిల్

తిరుమలాయపాలెం: నేలకొండపల్లి మండల కేంద్రంలో ఈ నెల 13న జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా జనరల్ కౌన్సిల్‌ని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సంఘం నాయకులు మండలంలోని బచ్చోడు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు గొర్రెపాటి వీరస్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, రామకృష్ణ, రామచంద్రు, లచ్చయ్య, రమేష్ పాల్గొన్నారు.

బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదు..

ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదని బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అన్నారు. కవితపై సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌పై పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేసి దిష్టిబొమ్మలను దహనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంరూరల్: బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే కందాళ, నాయకులు



ఖమ్మంమయూరిసెంటర్: బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని సీఐ శ్రీధర్‌కు ఫిర్యాదు చేస్తున్న నాయకులు



నేలకొండపల్లిలో..



తిరుమలాయపాలెం: దిష్టిబొమ్మని దహనం చేస్తున్న నాయకులు



కూసుమంచిలో..



కామేపల్లి(కారేపల్లి): సంజయ్ దిష్టిబొమ్మను ఊరేగిస్తున్న నాయకులు